ఎగసిపడుతున్న నిర్లక్ష్యం

పైపులైన్ లీకై వృథాగా పోతున్న తాగునీరు

అసలే వేసవి కాలం.. తాగునీటి కోసం పలు గ్రామాల్లో ప్రజలు తండ్లాడుతున్నారు. కానీ బయ్యారం మండలం కంబాలపల్లి శివారు టేకులగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ లీకై నీరు ఎగసిపడుతూ వృథాగా పోతున్నాయి. ఇది చూసిన పలువురు అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.

– బయ్యారం, ఏప్రిల్ 17

మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సెక్రటరీ షఫీర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న గుడ్‌ఫ్రైడే సెలవు, 19న శనివారం వారాంతపు సెలవు, 20న ఆదివారం యార్డ్‌కు సెలవు ఉందని వివరించారు. తిరిగి 21న మార్కెట్ పునఃప్రారంభమవుతుందని పేర్కొన్నారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి మార్కెట్‌కు సరుకులు తీసుకురావద్దని సూచించారు.

ఉత్తమ రైటర్ అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

శ్రీనివాస్‌కు ఉత్తమ రైటర్ అవార్డు

గార్ల, ఏప్రిల్ 17: స్థానిక పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా పనిచేస్తున్న బీ శ్రీనివాస్‌కు గురువారం ఉత్తమ రైటర్ అవార్డుకు ఎంపిక య్యారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతులమీదుగా ఉత్తమ రైటర్ అవార్డు శ్రీనివాస్ అందుకున్నాడు. డీఎస్పీ తిరుపతిరావు, గార్ల ఎస్సై రియాజ్‌పాషా పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

గార్ల, ఏప్రిల్ 17: మండలంలోని పూమ్యతండాలో ఏరుగొండ వెంకన్నకు చెందిన గేదె గురువారం విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. బూరల భీమా వ్యవసాయ బావి వద్ద గడ్డి మేస్తుండగా తెగిన పడి ఉన్న విద్యుత్ వైర్లకు తాకి షాక్ కొట్టి చనిపోయింది. దాని విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. విద్యుత్ మోటర్ వైర్ ఇన్సులేటర్ వైర్‌కు తాకి ఉండగా దాన్ని తాకడం వల్ల గేదె మృతి చెందిందని ఏఈ మహేందర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

CHANGE OF FATHER NAME

★I, FAZEELATH FATHIMA D/o KHALID (Old Name) H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal Dist-506002, Telangana State. Have Changed my Father name from KHALID to **ALI MOHAMMED KHALID** (New Name) for all Purposes.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ధాన్యం ఆరబోసుకునేందుకు తిప్పలు

- డోర్నకల్ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం
- చెట్లు ఉండటంతో సరిపడ తేమ శాతం రాని ధాన్యం

డోర్నకల్ వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం

డోర్నకల్, ఏప్రిల్ 17: స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్, దాశరథి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్‌పీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ధాన్యం ఆరబోసుకునేందుకు సరిపడ విస్తారంగా స్థలం లేదు. మార్కెట్ ఆవరణలో చెట్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆరబోసిన ధాన్యం నీడ వల్ల సరైన తేమ శాతం రావడంలేదు. ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని రైతులు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరుతున్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు నిర్వహించి లారీల్లో తరలించాలని రైతులు అంటున్నారు.

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు

ఒకే చోట ఇరువర్గాల ధర్నా

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా వర్గపోరు బయటపడింది. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం ఈడీ చార్జిషీట్‌ను ఫైల్ చేసింది. దీంతో కాంగ్రెస్ ధర్నాకు పిలుపునివ్వడంతో గురువారం పట్టణంలోని మదర్‌థెరిస్సా సెంటర్‌లో కాంగ్రెస్ జిల్లా నాయకులు ధర్నా చేపట్టారు. పార్టీ నాయకులు ఐక్యంగా చేయాల్సిన ధర్నాలో వర్గపోరు కొనసాగింది. మొదటగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య తన అనుచరులతో మదర్‌థెరిస్సా సెంటర్ ధర్నా నిర్వహించారు. కొంత సమయం తర్వాత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి అనుచరులతో మదర్‌థెరిస్సా సెంటర్‌కు చేరుకున్నారు. పట్టణ అధ్యక్షుడు అంజయ్య మీడియాతో మాట్లాడుతుండగా భరత్‌చంద్రారెడ్డి వర్గీయులు గట్టిగా నినాదాలు చేయడంతో అంజయ్య మాట్లాడడం మధ్యలోనే ఆపేశాడు. అనంతరం మదర్‌థెరిస్సా సెంటర్‌లో ఒక దగ్గర భరత్‌చంద్రారెడ్డి అనుచరులు, అదే సెంటర్‌లో అంజయ్య వర్గీయులు ధర్నా నిర్వహించారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని గమనించిన పట్టణ అధ్యక్షుడు అంజయ్య తన అనుచరులందరినీ పక్కకు పిలిచాడు. కొంత సమయం వేచి ఉన్నా, ఘర్షణ వాతావరణం అలాగే ఉండడంతో అంజయ్య తన వర్గీయులను ధర్నా నుంచి తీసుకెళ్లాడు. భరత్‌చంద్రారెడ్డి అనుచరులు ధర్నా కొనసాగించారు. ఒకే పార్టీలో ఉన్న ఇద్దరు నేతల మధ్య ఐక్యత లేదని, ఎప్పుడూ కూడా వర్గపోరు కొనసాగుతున్నదని స్థానికులు చర్చించుకున్నారు.

మహబూబాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు అంజయ్య

అదే సెంటర్‌లో ధర్నా చేస్తున్న జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, అనుచరులు

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మరిపెడ, ఏప్రిల్ 17: మండలంలోని నీలికుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శరత్‌చంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ మాట్లాడుతూ ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించినప్పటికీ, నీలికుర్తిలో ఏర్పాటు చేయలేదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సెంటర్‌ను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎండీ అబ్దుల్ రషీద్, యాకన్న, అంజి, వస్రామ్ పాల్గొన్నారు.

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణిస్తున్న కూలీలు

ప్రమాదకరంగా ప్రయాణం

దంతాలపల్లి, ఏప్రిల్ 17: మండలంలో ఆటోల్లో పరిమితికి మించిన సంఖ్యలో కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. కూలీలు రోజూ కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, దాట్ల, దంతాలపల్లి, ఆగపేట గ్రామాలతోపాటు ఇతర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఇతర ప్రాంతాల్లో పనికి వెళ్తున్నారు. ఆటోలు, టాటా ఏస్ ట్రాలీలు, బొలేరో, ట్రాక్టర్లలో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పరిమితికి మించి కూలీలను వాహనాల్లో తరలించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

ఇమ్మడి రమేశ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గార్ల, ఏప్రిల్ 17: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి రమేశ్(50) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పరామర్శించారు. మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్, గుడిచుట్టు నాగయ్య, ముంగి రాములు, బొబ్బాల ఉపేందర్, సీపీఎం నాయకుడు ఇమ్మడి గోవింద్ పాల్గొన్నారు.

కోర్టుకు హాజరు కాని ఇద్దరి అరెస్ట్

డోర్నకల్, ఏప్రిల్ 17: కోర్టు వాయిదాలకు హాజరు కాని ఇద్దరిని డోర్నకల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లబండ తండాకు చెందిన గుగులోత్ భాస్కర్, ఖమ్మం జిల్లా నాయుడుపేటకు చెందిన ఇస్లావత్ మురళీపై పలు కేసులు నమోదయ్యాయి. వీరు మహబూబాబాద్ కోర్టులో కేసు వాయిదాలకు హాజరు కావడం లేదు. కోర్టు మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు గుగులోత్ భాస్కర్, ఇస్లావత్ మురళీపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

కేసముద్రం, ఏప్రిల్ 17: మండల కేంద్రానికి చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ క్వింటాల్ బియ్యాన్ని అందించారు. గురువారం మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సామల నరసయ్య, మామిడాల శ్రీనివాస్, సామల లక్ష్మీనారాయణ, వనపర్తి లలిత, రాజానాయక్, వెంకటమ్మ, సౌజన్య, సంగీత, సదానందం, మదన్, దనమ్మ, ప్రవీణ్ ఉన్నారు.

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

మాజీ సర్పంచ్ కుటుంబానికి ఆర్థికసాయం

కురవి, ఏప్రిల్ 17: మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండా మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ కిషన్‌నాయక్ ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ గురువారం తండాకు వెళ్లి మృతుడి కుటుంబానికి రూ.1లక్ష ఆర్థికసాయం అందజేశారు. కిషన్‌నాయక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను, బాదె నాగయ్య, అల్లూరి కిషోర్ వర్మ, గుగులోత్ నెహ్రూనాయక్, ఐలి నరహరి, గుగులోత్ రవినాయక్, మంగీలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచేలా విధులను నిర్వర్తించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేరాల నియంత్రణ, విధుల నిర్వహణ, శిక్షలపై పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం సీజన్‌లో ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ సీడ్స్ జిల్లాలోకి రాకుండా, జిల్లా నుంచి వెళ్లకుండా పూర్తిగా నియంత్రించాలన్నారు. నకిలీ విత్తనాల తయారీ, రవాణా, విక్రయానికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో రైతులను నకిలీ విత్తనాలపై చైతన్యం చేయాలని ఆదేశించారు. డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యవర్గం

మండల సమాఖ్య కార్యవర్గ బాధ్యులు

గూడూరు, ఏప్రిల్ 17: ఐకేపీ ఉదయశ్రీ మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేశారు. స్థానిక మండల సమాఖ్య సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికలో మండలంలోని 66వ గ్రామైక్య సంఘాల(వీవో)కు గాను 56 గ్రామైక్య సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ ఏడాది నూతనంగా వచ్చిన నిబంధనల ప్రకారం ముందుగా హాజరైన 56 మంది సభ్యుల నుంచి 12 మంది ఈసీ సభ్యులను ఎంపిక చేశారు. వారి నుంచి లాటరీ పద్ధతిన అధ్యక్షుడిగా అయోధ్యపురానికి చెందిన బీమగాని మయూరి (రెండేళ్లకు), అప్పరాజుపల్లి క్లస్టర్ నుంచి కార్య దర్శిగా మూడు విజయ (మూడేళ్లకు), గూడూరు క్లస్టర్ నుంచి కొలేపాక ప్రియాంక కోశాధికారిగా (మూడేళ్లకు) ఎంపికయ్యారు. ఎస్ఆర్‌పీ రజిత ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, ఏపీఎం రవీందర్, కార్యాలయ సిబ్బంది సమ్మెట జ్యోతి ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నర్సింహులపేట, ఏప్రిల్ 17: ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలతోపాటు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో రామ్మోహన్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో వసతులు, సౌకర్యాలు, అత్యుత్తమ విద్యా బోధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ బోధన ఉంటుందని, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనంతోపాటు సైన్స్‌ల్యాబ్, లైబ్రరీ, ఆటలు, డిజిటల్ విద్య అందించనున్నట్లు పేర్కొన్నారు. పడమటి గూడెం, కొమ్ములవంచ జయపురం, రామన్నగూడెం, మంగళితండా పాఠశాల విద్యార్థులు హెచ్ఎంలు వీరేందర్, క్రాంతికుమార్, వెంకటయ్య, శ్రీనివాస్, గణేశ్, వెంకటేశం, రాజరత్నం ఉన్నారు.

కేసముద్రంలో క్రైస్తవుల శాంతి ర్యాలీ

కేసముద్రం, ఏప్రిల్ 17: గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని గురువారం క్రైస్తవులు మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రారంభించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఆర్‌టీఏ సభ్యులు రావుల మురళీ ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం అందించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సోమ నర్సయ్య, వెంకన్న, రాము, రమేశ్, యాకయ్య, స్వరూప పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

చిన్నగూడూరు/ కురవి/ మరిపెడ, ఏప్రిల్ 17: కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అన్నారు. చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు విషంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, కురవి మండలం అయ్యగారిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. మరిపెడలో ఆదివారం నిర్వహించే సేవాలాల్ భోగ్‌బండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ రామారావ్, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాగిరిరెడ్డి ఉన్నారు. మరిపెడ ఆత్మ చైర్మన్‌గా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు. కురవి రైతువేదిక, మరిపెడ మండలం గిరిపురం రైతువేది కలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మచారి, ఆర్డీఓ కృష్ణవేణి, కురవి తహసీల్దార్ సునీల్‌రెడ్డి, డీటీ గణేశ్, ఆర్ఐ నెల్లూరి రవికుమార్, మరిపెడ తహసీల్దార్ సైదులు, ఆర్ఐ శరత్‌చంద్ర పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

తహసీల్దార్లను దూషించడం తగదు

ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్‌పై ట్రెస్సా, రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు

మహబూబాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని చిన్నగూడూరు, మరిపెడ తహసీల్దార్లను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ పరుష పదజాలంతో దూషించడం తగదని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్, సర్వీస్ అసోసియేషన్ (ట్రెస్సా) జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్, తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ నాయకులు సైదులు, భగవాన్‌రెడ్డి, నాగరాజు, సునిల్‌రెడ్డి, మహబూబ్‌అలీ ఓ ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన సదస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సందర్భంగా చిన్నగూడూరు, మరిపెడ మండలాల్లో ఏర్పాటు చేసిన సదస్సులో ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ ఇసుక అనుమతులపై తహసీల్దార్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ జీవో ప్రకారమే అనుమతులు ఇస్తున్నారు తప్పా, జీవోను కాదని ఇసుక అనుమతులు ఇచ్చే అధికారం తహసీల్దార్లకు లేదనే విషయం ఎమ్మెల్యే గ్రహించకుండా వారిని దూషించడం సరికాదని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టడం అన్ని శాఖల సమష్టి కృషితోనే సాధ్యమని, ప్రస్తుత పరిస్థితుల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది లేక ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సమయం సరిపోవడం లేదని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి అమలు చేస్తున్న క్రమంలో సభాముఖంగా తహసీల్దార్లపై అనుచిత వ్యాఖ్యలు చేసి, మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు

- పదిహేను మంది అరెస్ట్
- భారీగా గుడుంబా, బెల్లం పానకం స్వాధీనం

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ బయ్యారం, ఏప్రిల్ 17 : జిల్లాలో గుడుంబా తయారీ కేంద్రాలపై గురువారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ మండలంలో 900 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. బానోత్ చిట్టెమ్మ, భూక్య లక్ష్మి, గుగులోత్ కైక, జ్యోతి, ధరావత్ వల్కిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ రాజు, వెంకటరమణ, భవాని, ఇబ్రహీం పాల్గొన్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 31లీటర్ల గుడుంబా, 700 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, కేసు నమోదు చేసి ఐదుగురిపై అరెస్ట్ చేసినట్లు ఏఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌చార్జి రాజేశుని ప్రవీణ్ తెలిపారు. కార్‌లో 400 కిలోల నల్లబెల్లం రవాణా చేస్తున్న రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన చెంగాల రాజేశ్‌ను అరెస్ట్ చేసి మహబూబాబాద్ జైలుకు తరలించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు. బయ్యారం మండలం కోయగూడెం, చుంచుబంధం తండాలో చేసిన దాడుల్లో ఐదుగురిపై కేసు నమోదు చేసి, 9లీటర్ల సారా, 900 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టుపడ్డ వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు జీ చిరంజీవి, సీహెచ్ నాగేశ్వర్‌రావు, సీహెచ్ నీరజ, ఎస్సైలు జీ చంద్రశేఖర్, ఐ అశోక్, ఆర్ కీర్తి, కానిస్టేబుళ్లు రాజు, వెంకటరమణ, వెంకటనర్సయ్య, ఇబ్రహీం, భవానీ పాల్గొన్నారు.

పిచ్చికుక్కల దాడిలో తొమ్మిది మందికి గాయాలు

కుక్కల దాడిలో చెవి సగ భాగం కోల్పోయిన మైబూబి

కేసముద్రం, ఏప్రిల్ 17: మండల కేంద్రంలో గురువారం పిచ్చికుక్కలు దాడి చేసి తొమ్మిది మందిని గాయపరిచాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు నాలుగు కుక్కలు ఉదయం ఇంటి బయట ఉన్న వారిపై దాడి చేశాయి. తొమ్మిది మందితోపాటు ఐదు పశువులను కరవగా గాయాలయ్యాయి. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. గాయపడిన వారిలో మహబూబి, మంద రవి, సారయ్య, అల్లావుద్దీన్, సాయిలు, ఓమల, పాపయ్య, ఎల్లయ్య ఉన్నారు. మహబూబీ చెవి సగ భాగం కోల్పోయింది. పిచ్చికుక్కలు దాడి చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది మైక్ ద్వారా ప్రచారం చేయగా ప్రజలు కట్టెలు పట్టుకొని బయటకు వచ్చారు.

కేజీబీవీకి సీలింగ్ ఫ్యాన్లు అందజేత

బయ్యారం, ఏప్రిల్ 17: స్థానిక కేజీబీవీలో విద్యార్థినులు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుండగా ఓ దాత సీలింగ్ ఫ్యాన్లు అందించి సేవా గుణాన్ని చాటుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు వివేక్ నెల రోజుల క్రితం మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు తదితర సామగ్రి పంపిణీ చేశారు. ఫ్యాన్లు లేక విద్యార్థినులు వేసవి దృష్ట్యా ఉక్కపోతతో పడుతున్న ఇబ్బందులను చూసి ఫ్యాన్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు 25 సీలింగ్ ఫ్యాన్లు పంపగా భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జీసీడీవో విజయకుమారి, అడ్వకేట్ హరినాయక్ చేతులమీదుగా విద్యార్థినులకు అందించారు. ఎస్వో నీలిమ, సాయికుమార్, డీఎస్ఎఫ్ఐ నాయకులు శాంతకుమార్, దీపక్ పాల్గొన్నారు.

కేజీబీవీకి ఫ్యాన్లు అందజేస్తున్న డీఎస్ఎఫ్ఐ నాయకులు

వన్యప్రాణిని చంపిన ఒకరి రిమాండ్

వన్యప్రాణి మాంసాన్ని చూపుతున్న డీఆర్వో ఉమారాణి, సిబ్బంది

బయ్యారం, ఏప్రిల్ 17: వన్యప్రాణిని చంపిన కేసులో గురువారం ఒకరిని రిమాండ్‌కు తరలించారు. డీఆర్ఓ ఉమారాణి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బాలాజీపేటకు చెందిన చుక్కల కృష్ణ గౌరారం బీట్ పరిధిలో అడవుల్లో కొండగొర్రెను ఉచ్చులు పెట్టి చంపినట్లు తెలిపారు. సమాచారం రావడంతో వన్యప్రాణి మాంసాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మహబూబాబాద్ కోర్టులో జడ్జి ఎదుట హాజరు పరచగా 14రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఏబీఓ రాంబాబు ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

దంతాలపల్లి, ఏప్రిల్ 17: ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనలో పెనుప్రమాదం తప్పింది. మండలంలోని దాట్ల గ్రామంలో గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ స్థానిక విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం పక్కకు ఒరిగి తీగలు తెగి కింద పడ్డాయి. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

వంట గ్యాస్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీన